


## మెట్రోకు KCR ఎలా శంకుస్థాపన చేస్తారు: కిషన్‌రెడ్డి

TS: నాడు రక్తం ఏరులై పారినా మెట్రో నిర్మాణం అడ్డుకొని తీరుతానన్న CM KCR.. రేపు ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రోకు ఎలా శంకుస్థాపన చేస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. పాతబస్తీలో మెట్రో పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో.. MMTS ఫేజ్-2 ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపైనా కేసీఆర్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు ఎన్నికల ప్రణాళికలో భాగంగానే KCR బూటకపు వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు.

07:36 pm,8th Dec 2022

# అప్పుడు మెట్రో వద్దన్నవ్.. ఇప్పుడెట్ల చేపడ్తవ్

- కేసీఆర్.. ఎయిర్ పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత నీకుందా?: కిషన్ రెడ్డి
- ఓల్డ్ సిటీలో మెట్రో పనులు ఎప్పుడు మొదలుపెడ్తవని ప్రశ్న



**హైదరాబాద్, వెలుగు:** గతంలో మెట్రో ప్రాజెక్టే చేపట్టనీయమన్న సీఎం కేసీఆర్.. ఇప్పుడెట్ల ఎయిర్ పోర్టు వరకు మెట్రో ప్రాజెక్టు చేపడతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. "రక్తం ఏరులై పారినా మెట్రో నిర్మాణం చేపట్టనియ్యం. ఎవ్వరినీ ఒక్క గజం కూడా తిరగనియ్యం" అని గతంలో కేసీఆర్ అన్నారని చెప్పారు. ఇలాంటి హెచ్చరికలతో హైదరాబాద్ లో మెట్రో నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన వ్యక్తికి ఇప్పుడు ఎయిర్ పోర్ట్ మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. దీనిపై కేసీఆర్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు రాష్ట్ర సర్కార్ నిధులు విడుదల చేసిన తీరు చూస్తుంటే, ఈ ప్రాజెక్టును పూర్తి కావడానికి కనీసం 65 ఏండ్లు పడుతుందని ఆయన విమర్శించారు. మెట్రో ఫేజ్ -1లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు ఓల్డ్ సిటీ మీదుగా 5.2 కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన మెట్రో లైన్ పనులు ఇంత వరకు ఎందుకు ప్రారంభించలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ సిటీ మెట్రో పనులు ప్రారంభించకుండా, ఎయిర్ పోర్ట్ మెట్రో పనులకు శంకుస్థాపన చేయడానికి సిద్ధమవడం చూస్తుంటే.. తమ అనధికారిక మిత్రులు ఒవైసీల మాటకు కట్టుబడి ఓల్డ్ సిటీ ప్రజలకు మెట్రోను దూరం చేయాలని ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోందని అన్నారు. ''మెట్రో ఫేజ్-1లో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద దాదాపు రూ.1,500 కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకారం తెలిపింది. ఇప్పటికే దాదాపు రూ.1,200 కోట్లు విడుదల చేసింది. ఓల్డ్ సిటీలో మెట్రో పనులు ప్రారంభిస్తే మిగతా నిధులు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని చెప్పారు. దీనిపై కేసీఆర్ కు గతంలో లేఖలు రాసినప్పటికీ ఎలాంటి జవాబు రాలేదన్నారు.

**ముందస్తు ఎన్నికల కోసమే అబద్ధపు హామీలు..**

ఎంఎంటీఎస్ ఫేజ్-2కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. దీంతో 2018లోనే పూర్తి కావాల్సిన ప్రాజెక్టు.. 2022 పూర్తవుతున్నా కాలేదని చెప్పారు. రూ.800 కోట్ల ప్రాజెక్టు ఖర్చు కాస్త రూ.1169.23 కోట్లకు పెరిగిందని తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.500.41 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సర్కార్ కు నాలుగు సార్లు లేఖ రాశాం" అని చెప్పారు. 800 కోట్ల ప్రాజెక్టునే ఎనిమిదేండ్లలో పూర్తి చేయని ప్రభుత్వం.. మూడేండ్లలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తుందో చెప్పాలన్నారు. ''కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగానే ఫామ్ హౌస్ వదిలి జిల్లాల్లో తిరుగుతున్నారు. అబద్ధపు హామీలిస్తూ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు" అని మండిపడ్డారు.

# మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత కేసీఆర్‌కు లేదు

## ● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

ఈనాడు, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారని, ఆ ప్రణాళికలో భాగంగానే ఫాంహౌస్‌ని వీడి జిల్లాల్లో బహిరంగ సభలు పెడుతున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఓవైపు తెలంగాణ సెంటిమెంట్‌ని రేకెత్తించాలని ప్రయత్నిస్తూ.. మరోవైపు రూ.కోట్ల నిధులు ఇస్తామంటూ బూటకపు ప్రకటనలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రక్తం ఏరులై పారినా హైదరాబాద్‌లో మెట్రో ప్రాజెక్టు వద్దని అప్పట్లో అన్న కేసీఆర్‌కు ఇప్పుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో నిర్మాణానికి శంకుస్థాపన చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పేదలు ప్రయాణించే రూ.800 కోట్ల ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టుకు రాష్ట్ర వాటా కింద రూ.500.41 కోట్ల నిధుల్ని కేసీఆర్ ఇవ్వలేదన్నారు. దీంతో 2008లో లక్ష్యంగా పెట్టుకున్న ప్రాజెక్టు 2022 నాటికీ పూర్తి కాలేదని ఆక్షేపించారు. ఎంఎంటీఎస్ రెండో దశకు మిగతా వాటా డబ్బు



లివ్వాలని సీఎంకు నాలుగుసార్లు లేఖలు రాసినా స్పందించలేదు. అలాంటి ముఖ్యమంత్రి రూ.6,250 కోట్లతో ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేస్తానంటే హైదరాబాద్ ప్రజలు నమ్ముతారా అని కిషన్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ‘‘మెట్రో మొదటి దశ నిర్మాణంలో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద దాదాపు రూ.1,500 కోట్లు ఇవ్వడానికి అంగీకరించిన కేంద్రం ఇప్పటికే దాదాపు రూ.1,200 కోట్లు ఇచ్చింది. ఓల్డ్ సిటీలో మెట్రో పనులను ప్రారంభిస్తే మిగతా నిధులివ్వడానికి సిద్ధంగా ఉంది. ఫలక్‌నుమా వరకు పనుల్ని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఒవైసీ సోదరులు చెప్పినట్లే పాతబస్తీ ప్రజలకు మెట్రోను దూరం చేస్తున్నారా? కేసీఆర్ ప్రభుత్వ తీరు పరిశీలిస్తే ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో 65 ఏళ్లయినా పూర్తి కాదు’’ అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# Complete pending HMRL projects first, Kishan to CM

**DC CORRESPONDENT**
HYDERABAD, DEC. 8

The state government's plan for a new Metro Rail line from Mindspace junction in Raidurg to RGIA, without completing existing projects, is yet another attempt by Chief Minister K. Chandrashekar Rao to hoodwink the public and divert attention from his failure to complete the HMRL projects, Union minister G. Kishan Reddy said here on Thursday.

"This pattern of abandoning existing projects that bring relief to the poor, followed by fancy announcements and inaugurations seems to have become a pattern of the 'Farmhouse Family'," Reddy said in a statement.

"This is not an issue that is being brought up for the first time. In fact, on December 29 of last year, I had written to the Chief



G. Kishan Reddy

Minister explicitly requesting him to complete commitments as far as Metro phase-1 was concerned," he said.

"For the opportunist that he is, it is not at all surprising that his dishonesty, obstructionism and crass opportunism had earlier led him to declare that Hyderabad Metro was an excuse for land-grabbing. He had even promised bloodshed while addressing a public meeting in Sultan Bazaar in the past. The present U-turn by way of proposing to lay foundation stone for a new line is not surprising as he is compelled to hide his own failures," Reddy said.

The Centre is providing approximately ₹1,500 crore as viability gap funding (VGF) to support the project. The Union government has already provided 85 per cent of its VGF support to HMRL for the Phase-I project, he said. Kishan Reddy said as per the agreement between the Centre and the TS government, a Green Line (Corridor Two) of Stage-4, Phase-1 was planned from Jubilee Bus Station in Secunderabad up to Falaknuma in the Old City via Charminar. However, the Green Line was stopped at Mahatma Gandhi Bus Station in Afzalgunj. "As a result, those living in the west side of the Old City are suffering," he said.

---

bringing experiences from Hyderabad Airport Metro owned project that will be

శుక్రవారం । 9 । డిసెంబర్ । 2022
హైదరాబాద్ । www.sakshi.com

# బూటకపు హామీలు ఎన్నికల కోసమే...

## కేసీఆర్‌పై కిషన్‌రెడ్డి ఆగ్రహం

- మెట్రో నిర్మాణం వద్దన్న వ్యక్తికి నేడు ఎయిర్‌పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా?



**సాక్షి, న్యూఢిల్లీ:** ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని ఎన్నికల ప్రణాళికలో భాగంగాగే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎయిర్‌పోర్టు మెట్రోకు శంకుస్థాపన సహా అనేక బూటకపు వాగ్దానాలను చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చిన హామీలనే ఇప్పుడు తిరిగి కొత్తగా చెబుతూ తెలంగాణ ప్రజలను కేసీఆర్ మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తన ఎన్నికల ప్రణాళికలో భాగంగానే ఫాంహౌస్‌ను వదిలి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బహిరంగ సభలను ఏర్పాటు చేసి అన్ని కోట్లు ఇస్తాం... ఇన్ని కోట్లు ఇస్తాం అంటూ సెంటిమెంటును ప్రజల్లో రేకెత్తించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

**కేసీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి...**

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రోకు శంకుస్థాపన చేయడానికి సిద్ధమవుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్... రక్తం ఏరులై పారినా మెట్రో నిర్మాణాన్ని చేపట్టనీయం, ఎవరినీ ఒక్క గజం కూడా తిరగనీయం అంటూ గతంలో చేసిన హెచ్చరికలను గుర్తుచేసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. గతంలో మెట్రో నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన వ్యక్తికి... ఇప్పుడు ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా? అని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. మెట్రో రెండో దశలో భాగంగా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం కేసీఆర్... పాతబస్తీ మీదుగా ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.2 కిలోమీటర్లు పొడవున నిర్మించాల్సిన మెట్రో లైన్ పనులను ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ సిటీ మెట్రో పనులను కాదని.. ఎయిర్‌పోర్ట్ మెట్రో పనులతో ముందుకు వెళ్లడం చూస్తుంటే అనధికారిక మిత్రులు ఒవైసీల మాటకు కట్టుబడి ఓల్డ్ సిటీ ప్రజలకు మెట్రోను దూరం చేయాలని నిశ్చయించుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు.

# పాతబస్తీకి 'మెట్రో' ఎప్పుడిస్తారు?

- ఎయిర్‌పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత వారికి ఉన్నదా?
- ఎంఎంటిఎస్ రెండోదశ నిధులు ఎప్పుడు చెల్లిస్తారు?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయటానికి సిద్ధమవుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రక్తం ఏరులైపారినా మెట్రో నిర్మాణాన్ని చేపట్టనీయం, ఎవ్వరికి ఒక్క గజం కూడా తీసుకోనీయమంటూ గతంలో తాను చేసిన హెచ్చరికలను ఈ సందర్భంగా ఒక్కసారి గుర్తు చేసుకుంటే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇలాంటి హెచ్చరికలతో హైదరాబాద్‌లో మెట్రో నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన వ్యక్తికి ఇప్పుడు ఎయిర్‌పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా అన్నది ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుందన్నారు. మెట్రోఫేజ్-2లో భాగంగా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి మెట్రో ఫేజ్-1లో భాగంగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు ఓల్డ్ సిటీ మీదుగా 5.2 కిలోమీటర్ల పొడవునా నిర్మించవలసిన మెట్రోలైన్‌ను పూర్తి చేయడం మాట అటుంచితే ఇంత వరకు పనులను కూడా ఎందుకు ప్రారంభించలేదో స్పష్టం చేయాలన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో పనులను ప్రారంభించకుండా ఎయిర్‌పోర్టు మెట్రో పనులకు శంకుస్థాపన చేయడానికి సిద్ధమవడం చూస్తుంటే తమ అనధికారిక మిత్రులు ఒవైసీ మాటకు కట్టుబడి ఓల్డ్ సిటీ ప్రజలను మెట్రోను దూరం చేయాలని నిశ్చయించుకున్నట్లు స్పష్టమవుతుందన్నారు.

మెట్రో ఫేజ్-1 నిర్మాణంలో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద దాదాపు రూ.1500కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకారం తెలిపిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.1200 కోట్లు నిధులను విడుదల చేసిందన్నారు. ఓల్డ్ సిటీలో మెట్రో పనులను ప్రారంభిస్తే మిగితా నిధులనుకూడా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, కెసిఆర్ ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం మూలంగా నిర్మాణ వ్యయం పెరుగుదలకు కారణమవుతుందన్నారు. ఈ పెరుగుతున్న నిర్మాణ వ్యయం, నిర్మాణం చేపట్టిన కంపెనీకి కూడా భారంగా మారుతుందన్నారు. దీనికి అనుగుణంగా మెట్రో ప్రయాణికులపై చార్జీల పెంపు భారం పడే అవకాశం ఉందన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి గతంలో లేఖలురాసినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు.

హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్డు రవాణా మార్గాలకు అదనంగా మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించాలన్నారు. హైదరాబాద్‌లో రైలు మార్గ ఉన్న అన్ని ప్రాంతాలకు కూడా ఎంఎంటీఎస్ సేవలను పొడిగించాలని 2010లో నిశ్చయించుకున్న భారతీయరైల్వే 2/3 వంతు వ్యయాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిన తరువాత రైల్వే బోర్డు ఆమోదంతో 2012-13లో రూ.816.55 కోట్లు అంచనా వ్యయంతో ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాథమిక అంచనా వ్యయం ప్రకారం ప్రాజెక్టు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.544.37 కోట్లను, కేంద్ర ప్రభుత్వం రూ.272.18 కోట్లను ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.

ఎంఎంటీఎస్ రెండవ దశ ప్రాజెక్టు పూర్తి కావడానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన మిగిలిన నిధులకు సంబంధించి కెసిఆర్ ప్రభుత్వానికి నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. రూ.800కోట్ల రూపాయలతో పూర్తి చేయటానికి సహకరించని కెసిఆర్ ప్రభుత్వం, రూ.6250కోట్లతో ఎయిర్‌పోర్టుకు మెట్రో ప్రాజెక్టును మూడు సంవత్సరాల కాలంలో ఏవిధంగా పూర్తిచేయగలరో హైదరాబాద్ ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ముందస్తు ఎన్నికల వెళ్లాలని తహతహలాడుతున్న కెసిఆర్ ఎన్నికల ప్రణాళికలో భాగంగానే ఈ బూటకపు వాగ్దానాలను చేస్తూ గతంలో ఇచ్చిన హామీలనే ఇప్పుడు తిరిగి కొత్తగా చెబుతూ, కొత్తగా ఏదో చేస్తున్నానని చూపిస్తూ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. తన ఎన్నికల ప్రణాళికలో భాగంగా ఫాంహౌస్‌ను వదిలి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బహిరంగ సభలనుపెట్టి అన్ని కోట్లు ఇస్తాం, ఇన్ని కోట్లు ఇస్తామంటూ తనదైన శైలిలో మరోసారి తెలంగాణ సెంటిమెంటును ప్రజలలో రేకెత్తించాలని చూస్తున్నారు.

# అప్పుడు మెట్రో వద్దన్నవ్.. ఇప్పుడెట్ల చేపడ్తవ్

- కేసీఆర్.. ఎయిర్ పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత నీకుందా?: కిషన్ రెడ్డి
- ఓల్డ్ సిటీలో మెట్రో పనులు ఎప్పుడు మొదలుపెడ్తవని ప్రశ్న



**హైదరాబాద్, వెలుగు**: గతంలో మెట్రో ప్రాజెక్టే చేపట్టనీయమన్న సీఎం కేసీఆర్.. ఇప్పుడెట్ల ఎయిర్ పోర్టు వరకు మెట్రో ప్రాజెక్టు చేపడతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. "రక్తం ఏరులై పారినా మెట్రో నిర్మాణం చేపట్టనియ్యం. ఎవ్వరినీ ఒక్క గజం కూడా తిరగనియ్యం" అని గతంలో కేసీఆర్ అన్నారని చెప్పారు. ఇలాంటి హెచ్చరికలతో హైదరాబాద్ లో మెట్రో నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన వ్యక్తికి ఇప్పుడు ఎయిర్ పోర్ట్ మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. దీనిపై కేసీఆర్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు రాష్ట్ర సర్కార్ నిధులు విడుదల చేసిన తీరు చూస్తుంటే, ఈ ప్రాజెక్టును పూర్తి కావడానికి కనీసం 65 ఏండ్లు పడుతుందని ఆయన విమర్శించారు. మెట్రో ఫేజ్ -1లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు ఓల్డ్ సిటీ మీదుగా 5.2 కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన మెట్రో లైన్ పనులు ఇంత వరకు ఎందుకు ప్రారంభించలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ సిటీ మెట్రో పనులు ప్రారంభించకుండా, ఎయిర్ పోర్ట్ మెట్రో పనులకు శంకుస్థాపన చేయడానికి సిద్ధమవడం చూస్తుంటే.. తమ అనధికారిక మిత్రులు ఒవైసీల మాటకు కట్టుబడి ఓల్డ్ సిటీ ప్రజలకు మెట్రోను దూరం చేయాలని ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోందని అన్నారు. ''మెట్రో ఫేజ్-1లో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద దాదాపు రూ.1,500 కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకారం తెలిపింది. ఇప్పటికే దాదాపు రూ.1,200 కోట్లు విడుదల చేసింది. ఓల్డ్ సిటీలో మెట్రో పనులు ప్రారంభిస్తే మిగతా నిధులు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని చెప్పారు. దీనిపై కేసీఆర్ కు గతంలో లేఖలు రాసినప్పటికీ ఎలాంటి జవాబు రాలేదన్నారు.

**ముందస్తు ఎన్నికల కోసమే అబద్ధపు హామీలు..**

ఎంఎంటీఎస్ ఫేజ్-2కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. దీంతో 2018లోనే పూర్తి కావాల్సిన ప్రాజెక్టు.. 2022 పూర్తవుతున్నా కాలేదని చెప్పారు. రూ.800 కోట్ల ప్రాజెక్టు ఖర్చు కాస్త రూ.1169.23 కోట్లకు పెరిగిందని తెలిపారు. "రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.500.41 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సర్కార్ కు నాలుగు సార్లు లేఖ రాశాం" అని చెప్పారు. 800 కోట్ల ప్రాజెక్టునే ఎనిమిదేండ్లలో పూర్తి చేయని ప్రభుత్వం.. మూడేండ్లలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తుందో చెప్పాలన్నారు. ''కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. అందులో భాగంగానే ఫామ్ హౌస్ వదిలి జిల్లాల్లో తిరుగుతున్నారు. అబద్ధపు హామీలిస్తూ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు" అని మండిపడ్డారు.